www.pencounter.net

# పెన్ కౌంటర్

అవినీతి పై అక్షర సమరం..!

హైదరాబాద్
14-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 4
సంపుటి:01
సంచిక: 160

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## నా ఉన్నతికి కారణం ఉపాధ్యాయులే..

- విద్యతో పాటు విలువలు ముఖ్యం: మంత్రి లోకేశ్
- మంగళగిరి డాన్ బాస్కో పాఠశాల స్వర్ణోత్సవాలకు హాజరైన మంత్రి లోకేశ్
- పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తానని విద్యాశాఖ మంత్రిగా హామీ
- కలిసికట్టుగా పాఠశాలను బలోపేతం చేద్దామని పిలుపు



2లో




# మెస్సీ రాకతో దద్దరిల్లిన ఉప్పల్ స్టేడియం

### ఉప్పల్ స్టేడియానికి మెస్సీ
### మెస్సీతోపాటు స్టేడియం చేరుకున్న రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్
### రేవంత్ టీమ్‌తో మెస్సీ ఫ్రెండ్లీ మ్యాచ్
### సింగరేణి ఆర్ఆర్-అపర్ణ మెస్సీ టీమ్ మధ్య మ్యాచ్
### సింగరేణి ఆర్ఆర్ టీమ్‌లో సీఎం రేవంత్ రెడ్డి
### అపర్ణ టీమ్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ అభిమానులకు మరుపురాని దృశ్యం ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ తొలిసారి నగరానికి రాగా, ఆయన రాకతో ఉప్పల్ స్టేడియం సందడిగా మారింది. మెస్సీతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్టేడియంకు చేరుకోవడంతో ఉప్పల్ ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మెస్సీ గౌరవార్థం, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఉప్పల్ స్టేడియంలో ఒక ప్రత్యేకమైన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు తలపడుతున్నాయి అవే సింగరేణి ఆర్ఆర్ టీమ్, అపర్ణ మెస్సీ టీమ్. సింగరేణి ఆర్ఆర్ టీమ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా, అపర్ణ టీమ్‌లో ఫుట్‌బాల్

2లో

## తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారు

- డబ్బు సంచులతో ప్రలోభ పెట్టారని, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణ
- ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు చూశారన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని వ్యాఖ్య





## తెలంగాణలో పార్టీ పనితీరుపై రాహుల్‌గాంధీ సంతృప్తి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, పంచాయతీ ఫలితాల గురించి వివరించిన పీసీసీ చీఫ్
- శంషాబాద్ విమానాశ్రయం నుంచి రాహుల్‌తో పాటు ఫలక్‌నుమా ప్యాలెస్‌కు
- ఘన స్వాగతం పలికిన సీఎం రేవంత్, మంత్రులు

## నక్సలిజం సాధించిందేమీ లేదు!



- నక్సలిజం నల్లతాచు పడగనీడలో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు
- సాయుధ వామపక్ష ఉద్యమం నిరుపయోగం
- శాంతి మాత్రమే అభివృద్ధి బాటల్ని పరుస్తుంది
- మార్చి 31కల్లా నక్సలిజాన్ని అంతమొందిస్తాం
- ఛత్తీస్‌గఢ్‌లో అమిత్ షా పునరుద్ఘాటన

## పథకాల పేర్ల మార్పులో కేంద్రం మాస్టర్


- ఎంజీఎన్ఆర్ఈజీఏ పేరు మార్పు ప్రతిపాదనపై కాంగ్రెస్ ధ్వజం
- పండిట్ నెహ్రూయే కాదు..మహాత్ముడన్నా మోదీ సర్కారుకు నచ్చడం లేదు
- గతంలో పలు స్కీముల పేర్లను ఇలా మార్చిందని ఆరోపణ
- ఉపాధి హామీ పథకం తమ ఘనతేనన్న ప్రధాన ప్రతిపక్షం




# చంద్రబాబు సహా నిందితులందరికీ క్లీన్‌చిట్ ఇచ్చిన కోర్టు

### వైసీపీ హయాంలో నమోదైన ఫైబర్‌నెట్ కేసు కొట్టివేత
### నష్టం జరగలేదంటూ ఫిర్యాదుదారుడి అఫిడవిట్
### వైసీపీ నేత ప్రొటెస్ట్ పిటిషన్‌ను తిరస్కరించిన న్యాయస్థానం

టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఫైబర్‌నెట్ కేసులో భారీ ఊరట లభించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఐడీ నమోదు చేసిన ఈ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు గురువారం కొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న చంద్రబాబుతో పాటు ఇతరులందరికీ క్లీన్‌చిట్ ఇస్తూ తుది తీర్పు వెలువరించింది. విచారణ చివరి దశకు చేరుకున్న సమయంలో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అసలు ఫిర్యాదుదారుడైన ఫైబర్‌నెట్ కార్పొరేషన్ మాజీ ఎండీ మధుసూదన్‌రెడ్డి, ప్రాజెక్టు వల్ల ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని పేర్కొంటూ కేసును ఉపసంహరించుకుంటున్నట్లు గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దీనికి ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అభ్యంతరం లేదని మరో అఫిడవిట్ సమర్పించడం గమనార్హం.



2లో



## అమరులకు ఘన నివాళి

- 2001 పార్లమెంట్ దాడికి 24 ఏళ్లు
- నివాళులర్పించిన ప్రధాని మోదీ, రాహుల్, సోనియా
- దేశం మీ త్యాగాన్ని ఎప్పటికీ మరువదు: రాష్ట్రపతి ముర్ము

## పథకాల పేర్ల మార్పులో కేంద్రం మాస్టర్

న్యూఢిల్లీ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(ఎంజీఎన్ఆర్ఈజీఏ) బిల్లు పేరును మారుస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. పథకాల పేర్లను మార్చడంలో మోదీ ప్రభుత్వం దిట్ట అంటూ ఎద్దేవా చేసింది. మహాత్మాగాంధీ అనే పేరుంటే వచ్చిన ఇబ్బందేమిటని నిలదీసింది. శనివారం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మీడియాతో మాట్లాడారు. పథకాలు, చట్టాల పేర్లను మార్చడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దిట్ట. గతంలో నిర్మల్ భారత్ అభియాన్‌ను స్వచ్ఛ భారత్ అభియాన్‌గా, గ్రామీణ ఎల్పీజీ పంపిణీ కార్యక్రమాన్ని ఉజ్వల యోజనగా మార్చారు. ఇలా రీ ప్యాకేజింగ్, బ్రాండింగ్‌లో బీజేపీ వాళ్లు సిద్ధహస్తులు. ఇప్పటిదాకా వాళ్లు పండిట్ నెహ్రూను మాత్రమే ద్వేషించారు. ఇప్పుడు మహాత్మాగాంధీ పేరు కూడా వారికి నచ్చడం లేదు. అందుకే, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును పూజ్య బాపు ఉపాధి హామీ పథకంగా మార్చారు' అని జైరాం రమేశ్ ఆరోపించారు. పేరు మార్చినంత మాత్రాన మన్మోహన్ సింగ్, సోనియా గాంధీలే గ్రామాల రూపురేఖల్ని మార్చిన ఈ పథకానికి ఆద్యులన్న విషయం ప్రజలు మర్చిపోరని ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు ఇదే పథకాన్ని వైఫల్యానికి చిరు నామాగా పేర్కొన్న ప్రధాని మోదీ, విప్లవాత్మ కమైన మార్పును తీసుకువచ్చిన ఈ పథకం ఘనత తమదేనని చెప్పుకునేందుకే పేరు మా ర్చారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థా గత) కేసీ వేణుగోపాల్ శనివారం ఎక్స్‌లో ఆరో పించారు. భారతావనికి గ్రామాలే పట్టుగొమ్మ లు అని ప్రవచించిన మహా త్ముడి పేరును లేకుండా చేసేందుకే మోదీ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. పథకానికి నిధుల కేటాయింపుల్లో ఏడాదికే డాది కోత విధించడంతోపాటు చెల్లింపులు సైతం లేకపోవడంతో బకాయిలు కొండల్లా పేరుకుపోతున్నాయన్నారు. మొత్తంగా ఈ పథకాన్ని ఎత్తి వేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. ఈ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా చేస్తున్న నిర్లక్ష్యాన్ని దాచి పెట్టడానికి కేంద్రం తీసుకున్న కంటి తుడుపు చర్య మాత్రమే నని పేర్కొన్నారు. వాస్తవానికి, ఈ ప్రభుత్వా నికి సంక్షేమ పథకాలపై సదుద్దేశం లేదు. ఏం చేయాలో తెలియనప్పుడు, ఇలాంటి చర్యల తో ఏదో చేసినట్లుగా ప్రజల ముందు నటి స్తోందని దుయ్యబట్టారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ పేరును మార్చుతూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్ర కేబినెట్ శుక్రవారం ఆమోదం తెలపడం తెల్సిందే. ఇకపై ఈ పథ కాన్ని పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజ నగా పిలుస్తారు. అదేవిధంగా, పనిదినాల సంఖ్యను ప్రస్తుత మున్న 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచనున్నారు.

## నా ఉన్నతికి కారణం ఉపాధ్యాయులే..

విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, మానవతా విలువలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి తన ఉపాధ్యాయులే కారణమని ఆయన గుర్తుచేసుకున్నారు. మంగళగిరిలోని డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో స్వర్ణోత్సవ శిలాఫలకాన్ని, నూతన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. "డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ. అనాథలకు అండగా నిలుస్తూ, ఇల్లు లేని వారికి నీడ కల్పిస్తూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతున్న గొప్ప వ్యవస్థ ఇది. 50 ఏళ్లుగా దివ్యాంగులకు అండగా నిలుస్తూ వారి పురోభివృద్ధికి కృషి చేస్తోంది" అని ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 35 పాఠశాలల ద్వారా విద్యతో పాటు విలువలను అందిస్తోందని కొనియాడారు. పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ, ఎయిడెడ్ వ్యవస్థ రద్దయిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యాశాఖ మంత్రిగా పాఠశాలకు అన్ని విధాలా అండగా నిలబడి, సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఏ స్థాయికి వెళ్లినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, పాఠశాలను మర్చిపోవద్దని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి డాన్ బాస్కో పాఠశాలను దేశంలోనే అద్భుతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మెస్సీ రాకతో దద్దరిల్లిన ఉప్పల్ స్టేడియం

దిగ్గజం లియోనల్ మెస్సీ భాగమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ మ్యాచ్‌ను తిలకించడానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, మ్యాచ్‌లోని అత్యంత ఆసక్తికర ఘట్టం ఏమిటంటే ఇప్పటికే గ్రౌండ్ లోకి సీఎం రేవంత్ రెడ్డి రాగ, మెస్సీ మ్యాచ్ చివరి ఐదు నిమిషాల్లో గ్రౌండ్‌లోకి దిగి తన జట్టు తరపున ఆడనున్నారు. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. రాజకీయ ప్రముఖులు, ప్రపంచ స్థాయి క్రీడాకారుడు ఒకే వేదికపై ఫుట్‌బాల్ ఆడటం నగర చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోనుంది.

## చంద్రబాబు సహా నిందితులందరికీ క్లీన్‌చిట్ ఇచ్చిన కోర్టు

2014-19 మధ్య ఫైబర్‌నెట్ ప్రాజెక్టులో నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు కేటాయించారని, దీనివల్ల ప్రభుత్వానికి రూ.114 కోట్ల నష్టం వాటిల్లిందని ఆరోపిస్తూ వైసీపీ హయాంలో సీఐడీ ఈ కేసు నమోదు చేసింది. ఇందులో చంద్రబాబును 25వ నిందితుడిగా చేర్చగా, నాటి కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ సాంబశివరావు తదితరులను కూడా నిందితులుగా పేర్కొన్నారు. తీర్పు వెలువడనున్న నేపథ్యంలో, వైసీపీ నేత, కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గౌతంరెడ్డి ప్రొటెస్ట్ పిటిషన్‌తో కోర్టును ఆశ్రయించారు. తన వాదనలు వినాలని కోరారు. అయితే, ఈ పిటిషన్‌కు విచారణార్హత లేదని స్పష్టం చేసిన న్యాయమూర్తి పి. భాస్కరరావు, దానిని తిరస్కరించారు. ఆ తర్వాత వెంటనే ఫైబర్‌నెట్ ప్రధాన కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ కేసు పెట్టారని టీడీపీ వర్గాలు మొదటి నుంచి ఆరోపిస్తున్న నేపథ్యంలో, కోర్టు తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది.




# తెలంగాణలో పార్టీ పనితీరుపై రాహుల్‌గాంధీ సంతృప్తి

హైదరాబాద్/శంషాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వ పనితీరు పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంతృప్తి వ్యక్తం చేశారని గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. మెస్సీ, రేవంత్‌రెడ్డిల మధ్య జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్‌గాంధీకి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితుల గురించి వివరించారని, ఈ సందర్భంగా ఆయన ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ గెలుపు, సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఎక్కువగా గెలిచిన విషయాలను వివరించారని తెలిపాయి. ఇందుకు రాహుల్ సానుకూలంగా స్పందించారని, ముమ్ముందు ఇదే పనితీరు కనబర్చాలని సూచించారని సమాచారం. కాగా, శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌లు ఒకే కారులో రాహుల్‌తో కలిసి వచ్చారు. అంతకుముందు శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన రాహుల్‌గాందీకి సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథ్, సచిన్ సావంత్, రాష్ట్ర మంత్రులు డి.శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఎం.ఎ.ఫహీమ్ తదితరులు స్వాగతం పలికారు.



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బకాయిలు వెంటనే విడుదల చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఫీజు బకాయిల కోసం నవంబర్ 17 నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థి నాయకుడు రాకేశ్ దత్తా చేస్తున్న పాదయాత్ర 250 కి.మీ.తో శనివారం హైదరాబాద్ చేరుకుంది. ఈ సందర్భంగా రాకేశ్ దత్తా బృందాన్ని కేటీఆర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... విద్యార్థులకు బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వానికి చేతులు రావడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాకేశ్ దత్తా మాట్లాడుతూ ఫీజు బకాయిలు విడుదల చేయాలని 20 రోజులుగా పాదయాత్ర చేశానన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకు ఎక్కే విధంగా డ్రోన్లు వద్దని విద్యార్థులకు టాయిలెట్లు, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పాదయాత్రలో ఖమ్మం నుంచి రాకేశ్ దత్తాతో పాటు విద్యార్థి నాయకులు గోనె శ్రీశ్రీ, ముదిగొండ పవన్, వాజెళ్ల అనిల్ తదితరులున్నారు.

# కేరళలో ఎల్‌డీఎఫ్ కోటను కూల్చిన బీజేపీ..

కేరళలోని తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) కంచు కోటగా ఉన్న ఈ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ విజయ ఢంకా మోగించింది. ఇక్కడ ఎల్‌డీఎఫ్ నాలుగు దశాబ్దాలకు పైగా అధికారంలో ఉంది. రాజధానిలో ఈ అధికార మార్పు లెఫ్ట్ ఫ్రంట్‌కు పెద్ద రాజకీయ దెబ్బగా చెబుతున్నారు.దనిజానికి తిరువనంతపురం అనేది కేరళ పరిపాలనా రాజధాని మాత్రమే కాదు, రాజకీయంగా కూడా ముఖ్యమైన ప్రాంతం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్ ఈ లోక్‌సభ స్థానం నుంచి వరుసగా నాలుగుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఈ ప్రాంతాన్ని చాలా కాలంగా కాంగ్రెస్, వామపక్ష కూటమికి బలమైన కంచుకోటగా పేరుంది. కానీ తాజాగా మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ ఇక్కడి నుంచి విజయం సాధించడం రాష్ట్రంలో కొత్త చర్చకు కారణం అయ్యింది. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల్లో 2-3 సీట్లు గెలవడం కంటే బీజేపీ ఈ విజయం చాలా ముఖ్యమైనదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ వంటి చోట్ల అధికారం పొందడం అంటే పట్టణ ఓటర్లు రాజకీయ ప్రత్యామ్నాయాలను కోరుకోవడాన్ని సూచిస్తుందని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ ప్రధాన పోటీ మధ్య ఉండేది. ఇప్పుడు కొత్తగా బీజేపీ కూడా ఈ పోరులోకి ఎంట్రీ ఇవ్వడంతో రాష్ట్రంలో ఈ మార్పు చాలా ముఖ్యమైనదిగా పేర్కొంటున్నారు. ఎల్‌డీఎఫ్ బలమైన కోట అయిన తిరువనంతపురంలో లెఫ్ట్ ఫ్రంట్ ఓటమిపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది.



ఈ విజయాన్ని ప్రజల చారిత్రాత్మకమైన తీర్పుగా బీజేపీ అభివర్ణించింది. ఈ ఫలితం కేరళలో బీజేపీకి సంస్థాగతంగా పెరుగుతున్న మద్దతును, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని కమలం పార్టీ నాయకులు అంటున్నారు. తాజా విజయంతో కాషాయదళంలో సరికొత్త ఉత్సాహం నెలకొంది. ఈ గెలుపు కేరళలో బీజేపీ భవిష్యత్తు రాజకీయ జీవితానికి బలమైన పునాదిగా ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. ఈ ఫలితాలను %ాణఖీ% నాయకత్వం తీవ్రంగా పరిగణించింది, ఆత్మపరిశీలన చేసుకోవాలని నాయకులకు పిలుపునిచ్చింది. ఎన్నికల ఫలితాలను వార్డు స్థాయిలో విశ్లేషించి, అవసరమైతే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

**అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ..**

తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించినందుకు నగర ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% వేదికగా "ధన్యవాదాలు తిరువనంతపురం!" అని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ కేరళ రాజకీయాల్లో తిరువనంతపురం మున్సిపల్ ఎన్నికల తీర్పును ఒక " కీలక మలుపు"గా అభివర్ణించారు. ఇక్కడ బీజేపీ-ఎన్‌డిఎకు లభించిన మద్దతు, కేరళ అభివృద్ధి ఆకాంక్షలను తమ పార్టీ మాత్రమే నెరవేర్చగలదని రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. తిరువనంతపురం వంటి శక్తివంతమైన నగరాన్ని అభివృద్ధి చేయడానికి, సామాన్య ప్రజల జీవనాన్ని మరింత మెరుగుపరచడానికి తమ పార్టీ కృషి చేస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు.

## నక్సలిజం సాధించిందేమీ లేదు!

రాయపూర్: నక్సలిజం నల్లతాచు పడగనీడ కారణంగా దేశంలో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి ఫలాలను అందుకోలేకపోయాయని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీకల్లా దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని ఆయన ప్రతిజ్ఞచేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా కేంద్రం జగ్‌దల్పూర్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శనివారం జరిగిన బస్తర్ ఒలింపిక-2025 క్రీడోత్సవ ముగింపు వేడుకలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. "ఆయుధం చేతబట్టిన నక్సలైట్లు నక్సలిజం పేరుతో సాధించింది ఏమీ లేదు. నక్సలిజం అనేది ఇటు సాయుధులకు ఉపయోగపడలేదు. అటు గిరిజనులకూ అక్కరకు రాలేదు. సాయుధ భద్రతాబలగాలకూ ఎలాంటి ప్రయోజనంలేని పనికిమాలిన పనిగా నక్సలిజం తయారైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటోతేదీలోపు దేశంలో నక్సలిజంను అంతం చేస్తాం. ఏడు జిల్లాల సమాహారంగా ఉన్న బస్తర్ రీజియన్‌ను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దుదాం. ఇకనైనా సీపీఐ(మావోయిస్ట్) ఉద్యమకారులు ఆయుధాలు విడనాడి సమాజ ప్రధాన స్రవంతితో కలిసి నడవాలి. దారితప్పిన యువతను పునరావాస పథకం ద్వారా మళ్లీ గాడినపెడతాం. గౌరవప్రద జీవితం గడిపే అవకాశం కల్పిస్తాం. ఈ ప్రాంతంలో అభివృద్ధికి బాటలు పడాలంటే ఒక్క శాంతితోనే సాధ్యం. బస్తర్ ఒలింపిక్%-%2024 చూడ్డానికి వచ్చా. ఈసారి కూడా బస్తర్ ఒలింపిక్%-%2025 వీక్షించేందుకు విచ్చేశా. వచ్చే ఏడాది బస్తర్ ఒలింపిక్%-%2026 చూడ్డానికి వచ్చేటప్పటికి ఈ ప్రాంతంలో నక్సలిజం తుడిచిపెట్టుకుపోవడం ఖాయం. ఛత్తీస్‌గఢ్‌లో మాత్రమేకాదు యావత్ భారతావని నుంచి దానిని తరిమేస్తాం. 2026 మార్చి 31కల్లా దేశవ్యాప్తంగా ఎరుపు ఉగ్రవాదాన్ని నామరూపాల్లేకుండా చేయాలని ప్రధాని మోదీ ప్రభుత్వం సంకల్పించింది. ఇది త్వరలో సిద్ధించనుంది. నక్సలిజాన్ని రూపుమాపడమే మా పనికాదు. ఈ ప్రాంత సర్వతోముఖాభివృద్ధే మా కర్తవ్యం. నక్సలిజం శకం ముగిసి నూతన అభివృద్ధి శకం త్వరలో ఆరంభమవుతుంది"అని అమిత్ వ్యాఖ్యానించారు. "బస్తర్ రీజియన్‌లో కాంకేర్, కొండగావ్, బస్తర్, సుక్మా, బీజాపూర్, నారాయణ్‌పూర్, దంతేవాడ జి ల్లాలున్నాయి. వెనుకబడిన ఈ 7 గిరిజన జిల్లాలను వచ్చే ఐదేళ్లలో అంటే 2030 డిసెంబర్‌కల్లా దేశంలోనే అత్యంత అభివృద్ధిబాటలో పయనించిన జిల్లాలుగా మార్చేస్తా.



## తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారు

అధికారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికలకు తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మెదక్ జిల్లాలోని పాపన్నపేట, ఘనపూర్ మండలాల్లో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన 26 మంది నూతన సర్పంచులు ఈరోజు హరీశ్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హరీశ్ రావు వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబ్బు సంచులతో ప్రలోభపెట్టాలని చూసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని అన్నారు. నామినేషన్ల దశ నుంచే బీఆర్ఎస్ మద్దతుదారు అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ఏకగ్రీవాల పేరుతో బెదిరించినప్పటికీ తమ కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాను వదలలేదని, ఈ గెలుపు బీఆర్ఎస్ కార్యకర్తల మనోధైర్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. పైగా కేసీఆర్ ఇస్తున్న పథకాలకు కోతలు పెట్టారని, ఈ మోసాన్ని ప్రజలందరూ గమనించారని వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారని అన్నారు. ముఖ్యంగా గిరిజన తండాల్లో మన అభ్యర్థులు, గిరిజన బిడ్డలు సర్పంచులుగా గెలవడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోసం, బీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మెజారిటీ స్థానాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే గెలిచారని అన్నారు.







## నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం, రెండవవిడత

# గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి (పెన్ కౌంటర్):** నల్లగొండ జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పారద ర్శ కంగా ని ర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అ న్నారు. ఆదివారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని10 మండలా లలో రెండవ విడత గ్రామపంచా యతీ ఎన్నికలు నిర్వ హించనున్న దృష్ట్యా శనివారం ఆమె మాడుగుల పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీ కరణ( డిస్ట్రి బ్యూషన్ రిసెప్షన్) కేం ద్రాన్ని తనిఖీ చేసి ఎన్నికల సామాగ్రి పంపిణీ కి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అంతేకాకుండా స్టేజ్- 2 అధికారులతో మాట్లాడారు,గ్రామ పంచాయతీ ఎన్నికలలో పో లింగ్ తో పాటు ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించాలని ఎ లాంటి వివాదాలకు, నిర్లక్ష్యానికి తా విప్వొద్దని పోలింగ్, కౌంటింగ్ అధి కారులు, సిబ్బందితో చెప్పా రు. ము ఖ్యంగా పోలైన బ్యాలెట్ ల భద్రత, బాధ్యత పూర్తిగా స్టేజ్ %-% 2 రిటర్నింగ్ ఆఫీసర్ పై ఉందన్నారు. ఈ సంద ర్భంగా జిల్లాకలెక్టర్ కౌంటింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల ను, రీ కౌంటింగ్ ప్రక్రి యను అడిగి తె లుసుకున్నారు. రీకౌంటింగ్, ఇతర విషయాల పై సూచనలు చేశారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన స మ యానికి కౌంటింగ్ ను ప్రారంభిం చా లని, ఫలితాల వెల్లడికి జాప్యం చే యవద్దని, ఎవరి అనుమతి కో సం ఆగవద్దని, ఎన్నికల నిబంధనల ప్ర కారం రిజల్ట్ వెల్లడి చే యాలని అ న్నారు.పోలింగ్ సిబ్బంది,కౌంటింగ్ అధికారులు, సిబ్బం ది పూర్తి బాధ్య తతో పనిచేయాలని, ఏ ఒక్క వ్యక్తి కి అనుకూలం గా, లేదా పార్టీకి అను కూలంగా ఉండకూడదని, ఎవరైనా తప్పు చేస్తే క్రిమినల్ కేసులు నమో దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఆదివారం ఎన్నికలు జరగనున్న 10 మండలాల్లోని 250 పోలింగ్ కేం ద్రా ల లోకషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పా టు చేశామని చెప్పారు. స్టేజి-2 ఆ ర్ వో లు కౌంటింగ్ పూర్తి అయిన త ర్వాత పోలైన బ్యాలె ట్ పత్రాలను భద్రపరిచే బాధ్యత వారిదేనని, ద గ్గరలోని ఎస్టీవోలో జమ చేసే వరకు వారే భాధ్యత వహించాలని తెలిపా రు. సుమారు 5000 మంది సిబ్బం ది సేవలను 2 వ విడత పోలింగ్ లో వినియో గించుకుంటున్నామని, వె బ్ కాస్టింగ్ తో పాటు, మైక్రో అబ్ ర్వ ర్లను ఏర్పాటు చేశామని, జిల్లా ఎ స్పీ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందో బస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దూరంగా ఉండే పోలింగ్ కేంద్రాలకు ముందుగానే మెటీరియల్ ను పం పించే ఏర్పాటు చేశామని, అంతేకా క పెద్ద మండలాలైన దామ రచర్ల , నె రేడుగొమ్ము వంటి మండలాలలో పెద్ద గ్రామపంచాయ తీలకు జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షణకు ని యమించడం జరిగిందని, ఆదివా రం నాటి పోలింగ్, కౌంటింగ్ లను సరైన సమ యంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె వెల్లడించారు.కాగా ఈనెల 14 న 2 వ విడత మిర్యాలగూడ డివిజన్ లోని అడ వి దేవులపల్లి, అనుముల, దామర చర్ల,మాడుగుల పల్లి, మిర్యా లగూ డ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురా రం, వేము లపల్లి మండలాల్లోని 2418 పోలిం గ్ కేంద్రాల పరిధిలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందు కుగాను 2898 మంది పిఓలు ,3334 మంది ఓపిఓ లను మించ డం జరిగింది.మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలె క్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచా యతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీ ఈవో శ్రీనివాసరావు, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



## గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి చీర్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రచారం



**మహాదేవపూర్, పెన్ కౌంటర్:** గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి చీర్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రచారం జోరుగా సాగుతుంది. ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో బొమ్మపూర్ సర్పంచి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చీర్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గతంలో ఓటమిపాలైన సానుభూతి ప్రజల్లో ఉండడంతో ఈసారి ఎలాగైనా గెలిపించుకుంటాం అని అంటున్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి గడపగడపకు వెళ్లి తన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. గ్రామస్తులు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానంటూ చంద్రశేఖర్ రెడ్డి గెలుపు దిశగా అడుగులు వేస్తున్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అంటున్నారు. గ్రామంలోని ముఖ్యమైన సమస్యలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తానంటున్నారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రధాన సమస్యలు అయినటువంటి సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, త్రాగునీటి సమస్య లేకుండా చేస్తానంటున్నారు. అంతేకాకుండా వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్ల సమస్యలను పరిష్కారం చేసి చూపుతా అంటున్నారు. ప్రచారంలో ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారు. ఈసారి ఎలాగైనా సర్పంచిగా చంద్రశేఖర్ రెడ్డిని గెలిపిస్తామని అంటున్నారు. దీంతో బొమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చంద్రశేఖర్ రెడ్డి సర్పంచిగా గెలుపు ఖాయమని భావిస్తున్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ హసీనాబాను అక్బర్ ఖాన్

**మహాదేవపూర్,పెన్ కౌంటర్:** స్థానిక పోరులో మహదేవ్పూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి హసీనాబాను అక్బర్ ఖాన్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అని ప్రజలు అంటున్నారు. గతంలో ఓటమిపాలైన పవనాలు వీస్తుందడంతో ఇక గెలుపు మరింత సులభం అంటున్నారు. హుషారుగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇక హసీనా భాను గెలుపును ఎవరు ఆపలేరు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. భారీ ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడుతానని హామీ ఇస్తున్నారు. గ్రామ ప్రజలు లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు.

**సానుభూతి గాలి:** హసీనాబాను అక్బర్ ఖాన్ గతంలో సర్పంచ్ బరిలో నిలిచి ఓటమిపాలయ్యారు. దీంతో కొంత నిరాశ చెందిన హసీనా భాను అక్బర్ ఖాన్ కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో మరోసారి సర్పంచి అభ్యర్థిగా అవకాశం దక్కింది. ఇటు ప్రజలలో కూడా గతంలో ఓటమిపాలైన సానుభూతి ఉండడంతో హసీనాబాను అక్బర్ ఖాన్ గెలుపు ఖాయమని అంటున్నారు.

**ఎటు చూసినా ప్రజల ఆదరణే**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి హసీనాబాను అక్బర్ ఖాన్ ప్రచారంలో ఎటు వెళ్లిన ప్రజలు నీరాజనం పడుతున్నారు. ఇంటి







పెద్ద కొడుకులా ఆదరిస్తూ,స్వాగతిస్తున్నారు. ఈసారి ఎలాగైనా గ్రామ ప్రథమ పౌరుడిగా హసీనాబాను అక్బర్ ఖాన్ లను గెలిపించే తీరుతాం అంటున్నారు. ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉండడంతో హసీనా భాను అక్బర్ ఖాన్ గెలుపు ఖాయం అయినట్టే.

**తేల్చి చెప్పిన కాంగ్రెస్ పెద్దలు**

తాజాగా శనివారం జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి ఎంట్రీ తో ప్రజల్లో ఉన్న అపోహలు పూర్తిగా తొలగిపోయాయి. ఇన్ని రోజులుగా ఒకే పార్టీలో కొనసాగుతున్న వర్గ పోరుకు స్థిరపడింది. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి హసీనాబాను అక్బర్ ఖాన్ లేనని తేల్చి చెప్పడంతో ప్రజలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు. ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించే వారిని ఓటర్లు నమ్మొద్దని పిలుపునిచ్చారు. అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అయినటువంటి హసీనాబాను అక్బర్ ఖాన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఎన్నికల నిర్వహణపై పలు అనుమానాలు..!?

**మర్రిగూడ (పెన్ కౌంటర్):-** ఎన్నికల నిర్వహణ పై పలు అనుమానాలకు తావిచ్చేలా ఉందని భీమనపల్లి సర్పంచి అభ్యర్థి నడిమింటి కళమ్మ ఆరోపించారు. శనివారం ఆ గ్రామంలో వార్డులకు పోటీ చేసిన అభ్యర్థులకు కలిసి నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.కౌంటింగ్ కేంద్రంలో ఏజెంట్ లు లేకుండానే లెక్కింపు చేపట్టారని ఆరోపించారు.అదే విధంగా పోలింగ్ కేంద్రం లో సీసీ పుటేజీను కూడా చూపించడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కాస శంకర్,గోరిగా సిరి, అంబాల రవి,గోడేటి నరసింహ, జిల్లా రాజు,జిల్లా రవి, నడిమిటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ కలెక్టర్ ఇలాత్రిపాఠి కీలక ప్రకటన, చినకాపర్తి విషయం పెద్దదేమి కాదు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి (పెన్ కౌంటర్):-** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం, చినకాపర్తి లో మొదటి విడత గ్రామ పంచాయ తీ ఎన్నికలలో పోలైన ఓట్లు డ్రైనేజీ లో బయటపడిన సంఘటనలో ఎ లాంటి బోగస్ ఓటింగ్ లేదా రిగ్గింగ్ జరగలేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎ న్నికల అధికారి ఇలా త్రిపాఠి స్ప ష్టం చేశారు. శుక్రవారం రాత్రి 6,7 గంట ల మధ్య చినకాపర్తిలో పో లైన బ్యా లెట్ పేపర్లు డ్రైనేజీలో బయటప డ్డాయని సమాచారం అందిన వెంట నే నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డిని వెంటనే అక్కడికి పం పించడం జరిగింద ని, ఎంపీడీవో, ఆర్వో , ఇతర సిబ్బంది అందరి సమక్షంలో ఆర్డిఓ విచార ణ నిర్వ హించారని,విచారణ అనంతరం పోలైన ఓట్లకు, కౌంటింగ్ కు సరిపోయాయని తెలిపారు.పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి న తర్వాత, గెలిచిన అభ్యర్థిని ప్రక టించిన అనంతరం, కౌంటింగ్ ఏజెం ట్ల సమక్షంలో వారి సంత కం తీసుకున్న తర్వాత బ్యాలెట్ పేపర్లు సరిపోల్చుకున్న తర్వాత గెలిచిన, ఓడి న అభ్యర్థుల సంతకాలు కూడా తీసుకున్న అనంత రం ఆర్ ఓ సంబంధిత గది నుండి



బయటికి వెళ్లిపోయారని, అనం తరం ఇలాంటి సం ఘటన జరిగిందని కలెక్టర్ తెలిపారు.నిబంధనల ప్రకారం బ్యాలెట్ పత్రా ల అకౌంట్ మ్యాచ్ అయిన త ర్వాత గన్ని బ్యాగ్ లో సీల్ చేయాల్సి ఉం డగా, స్టేజ్ -2 ఆర్వో వాటి ని వదిలి బయటకు వెళ్లడం, కింది స్థాయి అధికారులు వాటిని వది లి వేయడం వల్ల ఇలాంటి పరిస్థితి ఉత్పన్న మైందని తెలిపారు.చిన కాపర్తి గ్రా మ పంచాయతీ ఎన్నికల పోలింగ్ లో పోల్ అయిన ఓట్ల కు,బ్యాలెట్ బాక్సులో ఉన్న ఓట్లు,డ్రైనేజీలో దొ రికిన ఓట్లకు ట్యాలీ అయ్యింద ని ,ఎక్కడ బోగస్ ఓటింగ్ గాని, రి గ్గింగ్ గాని జరగలే దని ఆమె స్పష్టం చేశారు.పోలింగ్ ,కౌంటింగ్ ప్రక్రియ లో ఎక్కడ లోపాలు లేవని, విచారణ త ర్వాత ఆర్ డి ఓ సమక్షంలో దొ రికిన బ్యాలెట్ పేపర్లు కూడా స్ట్రాం గ్ రూంలో భద్రపరచినట్లు కలెక్టర్ వెల్లడించారు.అయినప్పటికీ ఇం దుకు బాధ్యులై న ఆర్వో పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడమే కాకుం డా, విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని, అ లాగే పోలింగ్ బృందాన్ని కూడా సస్పెండ్ చేసి నట్లు ఆమె వెల్లడించారు.



## టెక్ దిగ్గజంలో తొలగింపులు

కంప్యూటర్లను తయారు చేసే ప్రముఖ టెక్నాలజీ కంపెనీ ఇంటెల్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. తమ ఫ్యాక్టరీల్లో పని చేసే ఉద్యోగుల సంఖ్యను గణనీయంగా తగ్గించుకునేందుకు ప్రణాళిక వేసింది. వచ్చే జూలై మధ్యలో తొలగింపుల ప్రక్రియ ప్రారంభమై నెలాకరు కల్లా పూర్తికానుంది. కొత్త సీఈవో లిప్ బు టాన్ వచ్చాక ఇది తొలి, భారీ ఉద్యోగాల కోత కానుంది. ఉద్యోగుల తొలగింపు విషయాన్ని ఇంటెల్ నేరుగా ప్రకటించనప్పటికీ ఈమేరకు కంపెనీ ఉద్యోగులకు ఇంటర్నల్ మెమోల ద్వారా తెలియజేసినట్లు పలు అంతర్జాతీయ వార్త పత్రికల్లో కథనాలు వచ్చాయి. కంపెనీ తన అంతర్గత తయారీ విభాగమైన ఇంటెల్ ఫౌండ్రీలో కార్యకలాపాలను క్రమబద్ధీకరించుకుని, మరింత చురుకైన సంస్థగా మారాలని లక్ష్యంగా పెట్టుకుందని, అందులో భాగంగానే ఉద్యోగ కోతలు చేపడుతోందని పేర్కొన్నాయి. కంపెనీ చేపడుతున్న ప్రస్తుత తొలగింపుల్లో ఎంత మందిపై ప్రభావం పడుతుందనే విషయం వెల్లడికాలేదు. సీనియర్ నాయకత్వం నిర్దేశించిన ఆర్థిక లక్ష్యాలను చేరుకునే వరకు, తొలగింపులను అమలు చేయడంలో వ్యాపార యూనిట్లకు విచక్షణ ఉంటుందని సంబంధిత వర్గాలు సూచిస్తున్నాయి. పర్సనల్ కంప్యూటర్లు, ల్యాప్ టాప్ మార్కెట్లో డిమాండ్ పడిపోవడం, అమ్మకాలు క్షీణించడం, మరోవైపు ఎన్‌విడియా, ఏఎండీ వంటి ప్రత్యర్థుల నుంచి గట్టి పోటీ నేపథ్యంలో ముఖ్యంగా ఏఐ ఫోకస్డ్ హార్డ్ వేర్ లో ఉద్యోగ పునర్నిర్మాణంపై ఇంటెల్ దృష్టి పెట్టినట్లుగా తెలుస్తోంది.

## విప్రోలో మళ్లీ చేతులు మారిన ప్రమోటర్ల వాటాలు




ఓపెన్ మార్కెట్ లావాదేవీల ద్వారా ఐటీ దిగ్గజం విప్రో ప్రమోటర్ల వాటాలో 1.72 శాతం చేతులు మారింది. స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజాలు బీఎస్ఈ, ఎన్ఎస్ఈ సమాచారం ప్రకారం 1.72 శాతం వాటాకు సమానమైన 18.05 కోట్ల ఈక్విటీ షేర్లను అజీమ్ ప్రేమ్‌జీ ట్రస్ట్ విక్రయించింది. వీటిని షేరుకి రూ. 259 సగటు ధరలో ప్రమోటర్ గ్రూప్‌నకు చెందిన ప్రజీమ్ ట్రేడర్స్, జాష్ ట్రేడర్స్ కొనుగోలు చేశాయి. డీల్ విలువ రూ. 4,675 కోట్లుకాగా.. సోమవారం(9న) సైతం అజీమ్ ప్రేమ్‌జీ ట్రస్ట్ 1.93 శాతం వాటాకు సమానమైన 20.23 కోట్ల షేర్లను విక్రయించిన సంగతి తెలిసిందే. వీటిని షేరుకి రూ. 250 సగటు ధరలో ప్రేమ్‌జీ ఇన్వెస్ట్‌కు చెందిన ప్రజీమ్ ట్రేడింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ, హర్షమ్ ట్రేడర్స్ అండ్ ప్రజీమ్ ట్రేడర్స్ కొనుగోలు చేశాయి. డీల్ విలువ రూ. 5,057 కోట్లుకాగా.. గతేడాది నవంబర్‌లో ప్రజీమ్ ట్రేడింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ద్వారా ప్రేమ్‌జీ ఇన్వెస్ట్ 1.6 శాతం వాటాకు సమానమైన 8.49 కోట్ల విప్రో షేర్లను కొనుగోలు చేసింది. ఇందుకు రూ. 4,757 కోట్లు వెచ్చించింది. అయితే వీటిని ప్రజీమ్, జాష్ ట్రేడర్స్ వీటిని విక్రయించడం గమనార్హం!

## ఎంజీ మోటార్ ఆఫర్.. ఈవీపై రూ.4.4 లక్షలు డిస్కౌంట్!




ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఎంజీ మోటార్ తన ఈవీ కార్లపై భారీ డిస్కౌంట్ ప్రకటించింది. భారత్ మార్కెట్లోకి అడుగు పెట్టి ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రత్యేక ఆఫర్ తీసుకొచ్చింది. తన తొలి ఎలక్ట్రిక్ వాహనం జెడ్ఎస్ ఈవీపై ఏకంగా రూ.4 లక్షల తగ్గింపు ప్రకటించింది. పరిమిత కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని తెలిపింది. జెడ్ఎస్ ఎస్‌యూవీ ఎగ్జిక్యూటివ్ వేరియంట్‌పై రూ.13వేలు రాయితీ అందిస్తోంది. దీంతో ఈ కారు ధర రూ.16.88 లక్షల నుంచి రూ.16.75 లక్షలకు తగ్గింది. ఎక్సైట్ ప్రో వేరియంట్‌పై రూ.48వేలు డిస్కౌంట్ అందిస్తోంది. ఈ కారు ధర రూ.18.97 లక్షలు (ఎక్స్- షోరూమ్) కాగా.. ఆఫర్‌లో భాగంగా రూ.18.49 లక్షలకు కొనుగోలు చేయొచ్చు. రూ.23.64 లక్షలున్న ఎక్స్‌క్లూజివ్ ప్లస్ వేరియంట్‌ను రూ.19.49 లక్షలకే లభిస్తుంది. టాప్-ఎండ్ ఎసెన్స్ వేరియంట్‌పై అత్యధిక డిస్కౌంట్ అందిస్తోంది. ఈవీ ధర రూ.24.93 లక్షలు (ఎక్స్- షోరూమ్) కాగా.. ఆఫర్‌లో భాగంగా రూ.20.49 లక్షలకు కొనుగోలు చేయొచ్చు. అంటే ఏకంగా రూ.4.44 లక్షలు తగ్గింపు పొందొచ్చు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**రాజన్న సిరిసిల్ల** :గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు,సిబ్బందికి సూచనలు చేశారు.ఎస్ ఈ సీ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు.ఆయా గ్రామాలకు కేటాయించినవాహనాల్లో అధికారులు,సిబ్బంది సామగ్రితో తరలి వెళ్లారు కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసాచారి డీపీఓ షరీఫుద్దిన్ ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు




## ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గనిపల్లి అబ్బయ్య

**చింతపల్లి (పెన్ కౌంటర్):-** నిత్యం ప్రజలలో ఉండే వ్యక్తి నిస్వార్థపరుడు పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా!! వ్యక్తిగత జీవితాన్ని సైతం పక్కకు పెట్టి సమాజానికి, మన గ్రామానికి తన జీవితాన్ని కూడా అంకితం చేసిన బిఆర్ఎస్ బలపరిచిన పార్టీ సర్పంచ్ అభ్యర్థి గనిపల్లి అబ్బయ్య ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది!! గ్రామ సర్పంచ్ అభ్యర్థి గనిపల్లి అబ్బయ్య ఉంగరం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు రెండో విడతగాజిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి (పెన్ కౌంటర్):-** చంద్ర పవార్, IPS.ఆయన భద్రతను పరిశీలించారు దామరచర్ల పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు చట్టానికి భంగం కలిగించే ఏ ప్రయత్నమైనా చేస్తామని హెచ్చరించారు ఆర్డర్ కఠినంగా వ్యవహరించబడుతుంది. ఈ మేరకు ఈ నెల 14న ఎస్పీ తెలిపారు.రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి 282 గ్రాముల పరిధిలోని 2,418 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించారు. పరిధిలోని 10 మండలాల్లోని పంచాయతీలు మిర్యాలగూడ డివిజన్.దాదాపు 200 మంది పోలీసులు కింద ప్రతి మండలంలో మోహరించారు శాంతియుతంగా ఉండేలా డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణ ఎన్నికల నిర్వహణ. స్ట్రైకింగ్ ఫోర్సెస్ మరియు ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు ప్రతిస్పందించడానికి %జశ్రీ% మరియు %వా×%-స్థాయి అధికారుల క్రింద ఏదైనా పరిస్థితికి వెంటనే. సమస్యాత్మక, సున్నితమైన మరియు అతి సున్నిత పోలింగ్ జిల్లా వ్యాప్తంగా స్టేషన్లు గుర్తించబడ్డాయి మరియు గట్టి నిఘా పెట్టారు.వ్యక్తులు ఎవరు గత ఎన్నికల సమయంలో అవాంతరాలు సృష్టించారు రౌడీ షీటర్లు మరియు సాధారణ నేరస్తులతో సహా,నివారణ చర్యగా కట్టడి చేశారు.ఎవరైనా అడ్డుకుంటే తప్పేంటని ఎస్పీ హెచ్చరించారు ఎన్నికల ప్రక్రియ లేదా ఘర్షణలు మరియు అశాంతి సృష్టిస్తుంది విడిచిపెట్టబడదు మరియు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.ఎన్నికల సమయంలో కేసులు నమోదు




చేయవచ్చని పేర్కొంది భవిష్యత్తులో తీవ్రమైన పోలింగ్ రోజున, %దీచీూా% యొక్క సెక్షన్ 163 (ముందుగా సెక్షన్ 144) పోలింగ్ స్టేషన్ల చుట్టూ అమలులో ఉంటుంది,100 నుండి 200 మీటర్ల లోపల ప్రత్యేక పరిమితులతో.అనవసరంగా జనం గుమికూడడం నిషేధం.మొబైల్ ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంక్ బాటిల్స్, పెన్నులు మరియు మండే పదార్థాలు లోపలికి అనుమతించబడవు పోలింగ్ స్టేషన్లు.ఏదైనా సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు డైల్ 100 ద్వారా పోలీసులకు సమస్యలు.విజయోత్సవ యాత్రలు నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు.ర్యాలీలు, పటాకులు మరియు %ణజీ% వ్యవస్థలు ఖచ్చితంగా ఉన్నాయి గెలుపొందిన అభ్యర్థులపై నిషేధం విధించబడింది మరియు హెచ్చరించింది ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటారు.సమస్యలను కలిగిస్తాయి.ఆయన విజ్ఞప్తి చేశారు శాంతియుతంగా నిర్భయంగా ఓటు వేయాలని ప్రజలకు సూచించారు,

## అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుంది**

**ఇల్లంతకుంట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలన**

రాజన్న సిరిసిల్ల: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకో వాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు బోయిన్ పల్లి ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా ఇల్లంతకుంట జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని శనివారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్,జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. బోయినపల్లి ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో నేడు ఆదివారం 77 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు, 530 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారని వివరించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం ప్రిసైడింగ్ అధికారులు 910 ఓపీఓలు 1093 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు .